## వృద్ధులకు తగిన గౌరవం, ప్రాముఖ్యత ఇవ్వాలి

హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



2 లో


నేటి దినపత్రిక
# సూర్య



www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

గురువారం | 1 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10


# అధికారులు ఆశ్రమ పాఠశాలపై ఒక్కసారి దృష్టి సారించండి

- వాపోతున్న విద్యార్థులు తల్లిదండ్రులు
- అపరిశుభ్రం అస్తవ్యస్తం
- గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల అవస్థలు
- పక్కదారి పడుతున్న నిత్యవసర సరుకులు
- కట్టెలు తెచ్చిన వారికి నజరాగా బియ్యం అందజేస్తున్న వార్డెన్
- పురుగుల భోజనం పెడుతున్నారని విద్యార్థుల రోదన

గోవిందరావుపేట, జనవరి 31 (మేజర్ న్యూస్ సూర్య) : మేడారం జాతరను విజయవంతం చేయాలని జిల్లా అధికార యంత్రాంగం రేయింబవళ్లు కష్టపడుతుంటే ఇదే అదనుగా కొంతమంది అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఇక్కడ పని చేస్తున్న వార్డెన్ ఇన్చార్జిగా ఉండగా సిబ్బంది వార్డెన్ అనుమతితో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మిగతా 2లో..



## కోట్లతో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య): కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని మిగతా 2లో..

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా
- ఉపాధ్యాయ బోధన పట్ల అసంతృప్తి
- పోషణ్ వాటిక పనుల పురోగతి పై ఆరా



2 లో



### పదవ తరగతి విద్యార్థులపై

## ప్రత్యేక శ్రద్ధ చూపాలి



కాటారం, జనవరి 31, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాసేపు పాటలు బోధించారు. కొన్ని ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు.విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు .9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సెలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు.విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పాటశాల ఆవరణలో డ్రైనేజీ వ్యవస్థ పాడై దుర్వాసన వస్తుందని. తెలుసుకొని వెంటనే వాటి మరమ్మతులకు కావలసిన అంచనాలను తయారు చేసి ప్రతిపాదనలు అందజేస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తానని అధికారులకు తెలిపారు.ఖాళీ స్థలం లో మొలిచిన గడ్డి,పిచ్చి మొక్కలు తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు. అంకుశాపుర్ గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో పోషన్ వాటిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిని పర్యవేక్షించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ లో భాగంగా పండిస్తున్న కూరగాయ చెట్లను పరిశీలించి చిన్న పిల్లలకు అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకొని అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సమ్మయ్య , మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, తాసిల్దార్ నాగరాజు , సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, ఎంపీడీవో శంకర్ నాయక్ , సిడిపిఓ రాధిక, ఎంపీఓ ఉపేంద్రయ్య,, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లతో చేపట్టిన పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..



కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారులు,రైల్వే థర్డ్ లైన్, దేవాదుల ఎత్తిపోతల పథకం, సీతారామ ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ రెండవ స్టేజ్ పనులు ప్రగతిని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 163 జి వరంగల్ నుండి ఖమ్మం వరకు, 365 'ఏ కురవి నుండి ఖమ్మం వరకు, 930 పి తొర్రూరు నుండి బయ్యారం నెహ్రు నగర్ వరకు చేపడుతున్న జాతీయ రహదారుల పనులు, రైల్వే థర్డ్ లైన్ కొరకు భూ సేకరణ, నష్టపరిహారం, కురవి, గార్ల మండలాల ఆర్ఓబి పనులు నీటిపారుదల శాఖ ద్వారా పెద్ద వంగర మండలం పోచంపల్లి లో చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు 14వ ప్యాకేజీ కింద చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఎస్సారెస్పీ సెకండ్ స్టేజి పనుల లో భూసేకరణ పూర్తి చేసి నష్టపరిహారం త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్, జాతీయ రహదారులు అధికారి యుగంధర్, నీటిపారుదల శాఖ అధికారి వెంకన్న, కలెక్టరేట్ సెక్షన్ అధికారి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు ఆశ్రమ పాఠశాలపై

# ఒక్కసారి దృష్టిసారించండి




మొదటి పేజీ తరువాయి..

ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని, ఆశ్రమ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఉన్నప్పటికీ అది పనిచేయకపోవడంతో బోరు నీటిని విద్యార్థులు త్రాగునీరుగా, అన్ని అవసరాలకు అదే నీటిని వాడాల్సిన దుస్థితి నెలకొంది. 80 మంది విద్యార్థులు ఉన్న ఈ ఆశ్రమ వసతి గృహంలో ఒక వాచ్మేన్ తో పాటు నలుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. అయినప్పటికీ ఉన్న ఒకే ఒక గదిని వారం రోజులకు ఒకసారి శుభ్రం చేస్తారని సిబ్బంది అసలు పట్టించుకోరని విద్యార్థులు వాపోతున్నారు. హాస్టల్లో ఉండాల్సిన నిత్యవసర సరుకులు రాత్రి వేళలో పక్కదారి పడుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. మరుగుదొడ్ల సౌకర్యం చాలా ఇబ్బందిగా ఉంటుందని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు వాపోతున్నారు. తమ కష్టాలు తీర్చాలని వార్డెన్ కి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని బుధవారం విద్యార్థులు సూర్యప్రతినిధికి వివరించారు. బుధవారం హాస్టల్లో సందర్శించగా కనీసం నిలుచడానికి కూడా ఇబ్బందిగా పరిసరాలు ఉండటం హాస్టల్ నిర్వహణకు నిలువెత్తు అద్దం పడుతుంది. కాగా జిల్లా కలెక్టర్ స్పందించి ఆశ్రమ పాఠశాల దృష్టిపెట్టాలని ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులకు కోరుతున్నారు. హాస్టల్లో వంట చేసేందుకు వంటచేరుకు తెస్తున్న వారికి హాస్టల్ బియ్యాన్ని అందజేస్తున్నారని అయితే విద్యార్థులకు పెట్టాల్సిన బియ్యాన్ని కోత విధించి విద్యార్థులను ఉపవాసం ఉంచి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా చల్వాయిలోని గిరిజన బాలుర వసతి గృహంలో జరుగుతున్న అవినీతి పై దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన భోజనం, సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులను వేడుకుంటున్నారు.

# వృద్ధులకు తగిన గౌరవం, ప్రాముఖ్యత ఇవ్వాలి

### హనుమకొండ జిల్లా

### అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్: వృద్ధులకు తగిన గౌరవం, ప్రాముఖ్యత ఇవ్వాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్షరెన్స్ హాల్‌లో సినియర్ సిటిజన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత అని అన్నారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ద తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో విద్యార్థులకు, వృద్ధులకు గౌరవం, ప్రాముఖ్యత తెలిపేలా సంస్కార్ వికాస్ యోజన కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సలు ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల కోసం పని చేసే ప్రతి కార్యాలయాన్ని ప్రతి నెల తనిఖీ చేయాలన్నారు. ఆర్టిసి బస్సుల్లో వృద్ధులకు కేటాయించిన సీట్లలో వారిని కూర్చునే విధంగా ఆయా బస్సు డ్రైవర్లు, కండక్టర్లు బాధ్యత తీసుకునేలా డిపో మేనేజర్లు చర్యలు చేపట్టాల న్నారు. ప్రభుత్వ పునరావాస కేంద్రాల్లో ప్రతి ఎంట్రీని తప్పని సరిగా నమోదు చేయాలని , వారి స్థితి గతులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియ చేయాలన్నారు. అనంతరం సినియర్ సిటిజన్లు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని పునరావృతం చేయాలని , ప్రభుత్వం వృద్ధుల కోసం అవాసాలను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రుల పోషణ , సంరక్షణ చట్టం 2007 పై అవగాహన సదస్సులను జిల్లా, మండల , గ్రామ స్థాయిలో నిర్వహించాలని కోరారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డిఓ రమేష్, మెప్మా పిడి బద్రు నాయక్, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి



## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

కమలాపూర్, జనవరి 31, సూర్య న్యూస్: గ్రామాలే దేశానికి కొమ్మలని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై భవనాల ప్రారంభోత్సవ అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గ్రామాల అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలకు పెద్దపీట వేసి వాటి అభివృద్ధికి కెసిఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. ఒక్కో గ్రామం పై కెసిఆర్ ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి వాటిని అభివృద్ధి చేశారు అని అన్నారు. మొదటగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామ





పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కెసిఆర్ హయాంలోనే ఈ గ్రామపంచాయతీకి 20 లక్షల నిధులు మంజూరయ్యాయని అన్నారు. కాన్పర్తి గ్రామపంచాయతీ భవనాలతో పాటు రెండు మహిళ భవనాలను కూడా ప్రారంభోత్సవం చేశారు. కన్నూర్ గ్రామపంచాయతీ భవన ప్రారంభం తో పాటు పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటు వెలమ సంఘం భవనాన్ని కూడా ప్రారంభించారు. దేశరాజపల్లి గ్రామపంచాయితీ భవనం ప్రారంభించారు , ఒక్కో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సుమారు 20 లక్షల వరకు నిధులు కేటాయించామని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్, ఎంపీపీ రాణి శ్రీకాంత్ పిఎసిఎస్ చెర్మన్ సంపత్ రావు, ఇంద్రసేనా రెడ్డి, మాజీ జెడ్పిటిసి నవీన్ .సత్యనారాయణ రావు లతోపాటు గ్రామ సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# వరంగల్ ఎంపి స్థానం బిజేపిదే

### మోదీ మళ్లీ ప్రధాని అవుతారు

### ప్రజలు బిజేపిని గెలిపించాలనే అకాంక్షతో ఉన్నారు

### పేద వారికి అండగా ఉండే ప్రభుత్వం మోడీ ప్రభుత్వం

### పరకాలను అమర వీరుల జిల్లాగా ప్రకటించాలి

### పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, జనవరి 31, సూర్య న్యూస్ : వరంగల్ ఎంపి స్థానం బిజేపిదేనని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బుధవారం పరకాల పట్టణ బిజేపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు బిజేపిని గెలిపించాలనే అకాంక్షతో ఉన్నారని చెప్పారు. వరంగల్ పార్లమెంట్ స్థానం వంద శాతం బిజేపి గెలువడం ఖాయమన్నారు. 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయని అభివృద్ది , సంక్షేమ పథకాలు, పనులు 10 సంవత్సరంలోనే మోడీ ప్రజలు





మెచ్చే విధంగా చేశారని చెప్పారు. బిజేపి ఒక సిద్దాంతం గల పార్టీ అన్నారు. రెండు స్థానాలు ఉన్న బిజేపి ని ప్రజలు 300 స్థానాలకు కట్టబెట్టారని పేర్కొన్నారు. దేశంలోనే అత్యధిక ఐఐటిలు ఏర్పాటు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. పేద వారికి అండగా ఉండే ప్రభుత్వం మోడీ ప్రభుత్వమన్నారు. మహిళలకు చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. ప్రజలు బిజేపిని గెలిపించాలనే అకాంక్షతో ఉన్నారని చెప్పారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని 100 శాతం గెలువ బోతున్నామని తెలిపారు. పరకాల ను అమర వీరుల జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిజేపి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు మార్త, బిక్షపతి, గు జ్జ సత్యనారాయ ణ, కాచం గురుప్రసాద్, ఆర్పి జ యంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, దుబాసి వెంకటస్వామి, రాజభద్రయ్య పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్: పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల పై రాయితీ తో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్ల పై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని చెప్పారు. బైక్, ఆటోలకు 80 శాతం , ఆర్టిసి బస్సులకు 90 శాతం , ఇతర వాహనాలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించినట్లు తెలిపారు.

## బొంత శ్రీనివాస్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామానికి చెందిన బొంత శ్రీనివాస్ పై సస్పెన్షన్ ను ఎత్తివేసినట్లు చెన్నారావుపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి నరసయ్య బుధవారం తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బొంత శ్రీనివాస్ పై సస్పెన్షన్ ను ఎత్తివేసి కాంగ్రెస్ పార్టీలో కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ సిద్దన రమేష్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా కుష్టువ్యాధి దినోత్సవం ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు గ్రామాలలో సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా కుష్టు వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని యమున, ఏఎన్ఎం పుష్పలీల, హెల్త్ అసిస్టెంట్ మండల లింగమూర్తి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉండి లెక్కించగారూ. 1,11487 ఆదాయం



నర్సింహులపేట జనవరి 31 సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత పర్యవేక్షణలో జరపగా 1,11,487 ఆదాయం కాబడినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే వేణుగోపాల్ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ అర్చకులు నందనాచార్యులు రామాచార్యులు ఇతర సిబ్బంది మరియు మహబూబాద్ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు ఓరియెంటేషన్ తరగతులు

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారా వుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్ట్ నిపుణులచే ఓరి యెంటేషన్ తరగతులను నిర్వహించడం జరిగింది.కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ ఆధ్వర్యంలో నిర్వహించ డం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు అధిక సంఖ్యలో 10 జీపీఏ సాధించాలని తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్ట్ ని పుణులు వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించుటకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్ని సబ్జెక్ట్ ల నిపుణులు విద్యా ర్థులకు అర్థమయ్యే విధంగా బోధించారు. వారిలో భయంను పోగొ ట్టి సులభమైన పద్ధతిలో సబ్జెక్ట్ ను బోధించారు.విద్యార్థులు అం దరూ ఈ ఓరియెంటేషన్ తరగతులను సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ప్రభాకర రావు, సబ్జెక్ట్ నిపుణులు పోలెపల్లి రవి, అనుపమ, లింగమూర్తి, రెహమాన్, జగన్మోహన్, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు రవీందర్, వేముల కిషోర్, శ్రీనివాస రెడ్డి, ఉమాదేవి, నిర్మలదేవి, కుమారస్వామి, తేజస్విని, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# జీపీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, సిసి రోడ్లు. డ్రైనేజీ, లైటింగ్లు ఇంకా ఏ సమస్యలు ఉన్న వాటిని దశలవారీగా పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్నెపెల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు. డ్రైనేజీ. లైటింగ్ ఇంకా ఏ సమస్యలు ఉన్న వాటిని దశలవారీగా పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ రోజుతో ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచులు ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బుడుగ జంగాల కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ,మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



## మొగుళ్లపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ కు ఘన సన్మానం

### స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించిన గోపా నాయకులు



మొగుళ్ళపల్లి జనవరి 31 (మేజర్ న్యూస్ సూర్య): మొగుళ్లపల్లి ఎస్ఐగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన అనతి కాలంలోనే మండలంలోని ప్రజలందరి మన్ననలను పొందుతున్న తీగల మాధవ్ గౌడ్ ను గోపా జిల్లా నాయకులు వేముల మహేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు రాపర్తి సమ్మయ్య గౌడ్, గౌడ సంక్షేమ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, గౌడ సంఘం మొగుళ్లపల్లి గ్రామ సొసైటీ అధ్యక్షులు బత్తిని రమేష్ గౌడ్ ల నేతృత్వంలో గౌడ సంఘం నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్ లోని నూతనంగా నిర్మించిన ఎస్ఐ చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి..శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోపా నాయకులు మాట్లాడారు. పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..పేరు ప్రఖ్యాతులను తేవడమే కాకుండా..సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో.. కష్టపడి ఉన్నత చదువులను చదివి..ఉన్నతమైన స్థాయిలో నిలబడి..యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లామన్నారు. అలాగే మండలంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా..క్రైమ్ రేట్ పెరగకుండా ఉండేందుకు తమకు ఎల్లప్పుడు గౌడ నాయకుల సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని వెంకటేష్ గౌడ్, బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్, చెక్క సుభాష్ గౌడ్ తదితరులున్నారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవ ర్యాలీ

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మం డల కేంద్రంలో బుధవారం జంతు హింస నివారణ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా చైర్మన్,జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశానుసారం జంతు సంక్షేమ సంస్థ వరంగల్ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం బాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో హై స్కూల్ నుండి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా ర్యాలీని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జంతువుల సంరక్షణ, జంతు హింస నివారణ చట్టాలు, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలియ చేశారు.అలాగే జల్లి హైస్కూల్ లో కూడా జంతు సంక్షేమ సంరక్షణ గూర్చి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సరళ మాట్లాడారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా విద్యార్థుల కు వ్యాసరచన, వక్తృత్వపోటీలను నిర్వహించి బహుమతి ప్రధానం, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారావు పేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, మండల పశువైద్యాధికారి డాక్టర్ మంజిలాల్, డాక్టర్ రాధిక, జిల్లా కార్యాలయ పశు వైద్య సిబ్బంది రమేష్, జేవివో సమ్మయ్య, మండల పశు వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం పరామర్శించారు. మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాదాసి ఎల్ల స్వామి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, సీనియర్ నాయకులు పోలె పల్లి బిక్షపతి, బండారి సత్యం, శంకేశి రంజిత్ కుమార్, కార్యకర్తలు మాదాసి సునీల్, ఫిరోజ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యవారిపేట 2 ఇసుక క్వారీలో

# కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం





వాజేడు జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని అయ్యవారిపేట పంచాయతీ పరిధిలోని అయ్యవారిపేట 2 ఇసుక క్వారీలో రేసింగ్ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లోతుకు మించి ఎక్కువ లోతులో ఇసుక తోడి బయట ప్రదేశానికి తరలించి గుట్టలు గుట్టలుగా పేర్చి అక్కడినుంచి లారీలో తరలిస్తున్నారు అంతేకాకుండా ప్రతి లారీ రెండు నుంచి మూడు బకెట్లు అధికంగా వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు .దీని వైపు అధికారులు కనుచూపులో కూడా చూడకపోవడంతో వారు చేసిందే చేత ఆడిందే ఆట వలె ఇస్కాసురుల రాజ్యం కొనసాగుతుంది . మైనింగ్ అధికారులకు అధికారికి సమాచారం ఇచ్చిన ఆ క్వారీ వైపే చూడకపోవడం అంతేకాకుండా బహిరంగంగానే రేసింగ్ కాంట్రాక్టర్లు అందరికి ముట్టినవి అని చెప్పడం విశేషం. ఎక్కువ లోతు ఇసుక తీయడంతో పంట పొలాలకు బోరు బావుల నుండి వచ్చే నేరు రాకుండా పోతుందనే ఆందోళనలో ఆ చుట్టుపక్కల రైతులు ఉన్నారు .ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి



అయ్యవారిపేట 2 ఇసుక క్వారీ తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కోట్లతో చేపట్టిన పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య): కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధ వారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారులు,రైల్వే థర్డ్ లైన్, దేవాదుల ఎత్తిపోతల పథకం, సీతారామ ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ రెండవ స్టేజ్ పనులు ప్రగతిని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 163 జి వరంగల్ నుండి ఖమ్మం వరకు, 365 'ఏ కురవి నుండి ఖమ్మం వరకు, 930 పి తొర్రూరు నుండి బయ్యారం నెహ్రూ నగర్ వరకు చేపడుతున్న జాతీయ రహదారుల పనులు, రైల్వే థర్డ్ లైన్ కొరకు భూ సేకరణ, నష్టపరిహారం, కురవి, గార్ల మండలాల ఆర్ఓబి పనులు నీటిపారుదల శాఖ ద్వారా పెద్ద వంగర మండలం పోచంపల్లి లో చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు 14వ ప్యాకేజీ కింద చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఎస్సారెస్పీ సెకండ్ స్టేజి పనుల లో భూసేకరణ పూర్తి చేసి నష్టపరిహారం త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్, జాతీయ రహదారులు అధికారి యుగంధర్, నీటిపారుదల శాఖ అధికారి వెంకన్న, కలెక్టరేట్ సెక్షన్ అధికారి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు

## ఎమ్మెల్సీ ఓటుకు అర్హులు

### 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

### కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ ఓటుకు అర్హులని 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ వికలాంగుల విభాగం రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరిగే నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ పట్టా భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఫామ్-18 ద్వారా దరఖాస్తు చేసుకుంటే తమ ఓటు హక్కు నమోదుకు అర్హులవుతారని తెలిపారు.దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 6 అని ప్రతి కుటుంబంలో గ్రాడ్యుయేట్ పూర్తి చేసి గతంలో ఎమ్మెల్సీ ఓటుకు అప్లై చేసిన వారు మరల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ కోసం ఓటు నమోదు చేసుకుంటే తమ అమూల్యమైన ఓటు హక్కుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులవుతారని ఆయన కోరారు.

### ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారంకు

## అడ్డుపడడం నీచమైన చర్య

### టీజేఎస్ మండల కన్వీనర్ బాణాల నాగరాజు



కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారానికి బీఆర్ఎస్ అడ్డుపడడం నీచమైన చర్య అని టీజేఎస్ కేసముద్రం మండల కన్వీనర్ బాణాల నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ..జేఏసీ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి, కేసీఆర్ కు అండదండగ నిలిచన ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటని,కోదండరాం పిలుపుమేరకు రాజకీయాలకతీతంగా సకలజనుల సమ్మెలో తెలంగాణ ప్రజానీకం యావత్తు పాల్గొన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కోదండరాం కు సముచితస్థానం కల్పించలేదని,కెసిఆర్ ను కలిసేందుకు వెళితే ఆయనకు కనీసం అపాయింట్మెంట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోదండరాం చేసిన కృషిని గుర్తిస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా పదవిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తే ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం కాకుండా ఆపడానికి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న నీచమైన రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని నాగరాజు తెలిపారు. వెంటనే బీఆర్ఎస్ నేతలు ప్రొఫెసర్ కోదండరాం సార్ కు బహిరంగ క్షమాపణలు చెబుతూ కోర్టులో వేసిన కేసుని ఉపసంహరించు కోవాలని నాగరాజు కోరారు. ఈ సమావేశంలో మహమ్మద్ చాంద్ పాషా, గుగులోతు రమేష్, బానోతు మోహన్, కరుణాకర్, సురేష్,జీవిత, చాపల మధు, మహేష్, ఐలయ్య, చారి ,రాము వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు స్పెషల్

## ఆఫీసర్ల నియామకం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. మండలంలోని 31 గ్రామాలకు సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో వారి స్థానాల్లో స్పెషల్ ఆఫీసర్లను కేటాయించారు. 16 చింతల తండా గ్రామానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, అక్కల్ చెడ గ్రామానికి చెన్నారావుపేట పశువైద్యాధికారి మంజీలాల్, అమీనాబాద్ గ్రామాని కి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మల్లారెడ్డి, అమృతండాకు మిషన్ మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ సతీష్, బాపునగర్ కు ఏ సిడిపిఓ విద్య, బోడ మాణిక్యం తండాకు హార్టికల్చర్ అధికారిని జ్యోతి, భోజేర్వుకు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రవి, చెన్నారావుపేటకు తహసిల్దార్ ఫణికుమార్, చెరుకొమ్ము తండాకు ఎస్సారెస్పీ ఏఈ మౌనిక, ధర్మ తండాకు మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, గొల్లభామ తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ సంతోష్, గొల్లపల్లెకు సర్వేయర్ విద్యా శ్రీ, జీడిగడ్డ తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ శోభరాణి, జల్లికి విద్యుత్ ఏఈ జోగానంద్, జోజిపేట నారాయణ తండాకు ఏఈఓ స్మిత, కాల్ నాయక్ తండకు గిర్దావర్ స్వామి, కంది గడ్డ తండాకు ఏఈఓ సంపత్, ఖాదర్ పేటకు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, కోనాపురంకు వెటర్నరీ వైద్యాధికారిని రాధిక, లింగగిరికి మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మంగీలాల్, లింగాపురంకు ఏఈఓ వినయ్, పాపయ్య పేటకు మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, పాత ముగ్ధుంపురంకు వ్యవసాయ అధికారి శశికాంత్, పత్తి నాయక్ తండాకు ఇరిగేషన్ ఏఈ సంతోష్, పుల్లయ్యబోడు తండాకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, శంకరం తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, సూర్యాపేట తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజు, తిమ్మరాయిని పహాడ్ కు మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, తోపనగడ్డ తండాకు ఏఈఓ రఘు, ఉప్పరపల్లికి ఎంపీడీవో భారతి, ఎల్లయ్య గూడెంకు పశువైద్యాధికారి శ్రావణ్ లను నియమించారు.

### తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల గెజిటెడ్

### అధ్యాపకుల క్యాలెండర్ ఆవిష్కరణ



మల్హర్ రావు జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ 711 భూపాలపల్లి జిల్లా యూనియన్ సభ్యులు తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2024వ సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరించారు. గెజిటెడ్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారం దిశగా కళాశాలల అభ్యున్నతి కి తమ సంఘం పనిచేస్తుందని, కళాశాల అధ్యాపకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుప్పటి ప్రవీణ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవీందర్, జిల్లా మహిళా కార్యదర్శి స్వరూప రాణి, సభ్యులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.



## మిత్రుని మరణ వార్తతో చెల్లించిన బాల్య మిత్రులు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జనవరి (30) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు 1998-1999 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు తమ బాల్య స్నేహితుడు అలుగునూరి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు ఇంటికి వచ్చి విషయం తెలుసుకొని 54,500 రూపాయలు హార్దిక సహాయం చేయడం జరిగింది, మృతి చెందిన అలుగునూరి శ్రీనివాస్ కు ఇద్దరు కుమార్తెలు, భార్య శోక సముద్రంలో కి వెళ్ళిపోయారు, వారికి మేమందరం ఉన్నాము అని బాల్యమిత్రులు ధైర్యం చెప్పడం జరిగింది, తమ స్నేహితుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొట్టం రాజు, బొల్లెపల్లి ప్రదీప్, గందెపెల్లి విద్యాసాగర్, భాస్కర్ ,వేణు, ఉదయ్ కుమార్ ,యాదగిరి, రవికుమార్ ,సిహెచ్ మధు ,సిహెచ్ శివాజీ ,అనిల్ కుమార్, పి రాజు, తోపాటు ఒంటిమామిడిపల్లి ఉడుత గూడెం కుందేలు గ్రామ పూర్వ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## గౌడ కార్మికుల హక్కుల కోసం పోరాడుతా..!

**గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూల వెంకటేశ్వర్లు గౌడ్**

**నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్**



పాలకుర్తి, జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య): గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ ఉప్పల్ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించారు. పోలిట్ బ్యూరో సభ్యులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూల వెంకటేశ్వర్లుగౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా మూల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు.గత సంవత్సరాలుగా గౌడ జాతి కోసం గౌడ కార్మికుల కోసం అనునిత్యం తెలంగాణలో వివిధ జిల్లాలలో మండలాలలో గ్రామాలలో కార్మికుల కోసం కార్మికుల అభ్యున్నతి కోసం నిరంతరం వారి శ్రేయస్సు కోసం పనిచేస్తున్న తనకు పోలిట్ బ్యూరో సభ్యులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ కు తెలంగాణ 33 జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# బతుకు ఆటో బండి...!

**దుర్భర జీవితాలు గడుపుతున్న ఆటో డ్రైవర్లు**

**ఏమాత్రం ఆదుకోలేకపోతున్నా పథకాలు**

**ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు ఇప్పిస్తేనే మనుగడ**

**ఆర్టీసీ బస్సులు వెళ్లలేని మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్తున్న ఆటోలు**

**అత్యంత ప్రాచుర్యం పొందిన ప్రజా రవాణా వాహనం ఆటో**



ఖానాపురం జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): స్వాతంత్ర ఉద్యోగం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం ఇస్తూ ప్రజలను ఇంటి నుండి బయటకు



సురక్షితంగా చేరవిస్తూ.. రాత్రయినా.. పగలైనా.. ఎండైనా.. వర్షమేనా ఇలాంటి సమయంలో ఏమైనా చేయాల్సిన గమ్యస్థానానికి సురక్షితంగా చేరుస్తున్న ఆటో డ్రైవర్లు. ఆర్టీసీ బస్సులు వెల్లులేని మారుమూల ప్రాంతాలకు వెళ్తున్న ఆటోలు. ప్రజా రవాణా సాధనంగా ఎంతో కృషి చేస్తున్నారు. ఆడపాదనప సంఘటనలు మినహా సురక్షితంగా గమ్యస్థానాలకుచేరవేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి రావాలన్న విద్యార్థులు పాఠశాలకు వెళ్తున్న అత్యవసర సమయంలో గమ్యస్థానానికి చేరాలంటే ఆటో ఏకైక మార్గం అలాంటి ఆటోని నడుపుతూ జీవన గడుపుతున్న ఆటో డ్రైవర్ల పరిస్థితి ప్రస్తుతం బతుకు ఆటో బండి గా మారింది. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు,ప్రైవేట్,ఫైనాన్స్ కంపెనీ ఓడీలు,ట్రాఫిక్ పోలీసుల ఈ చలాన్లు తదితర ఇబ్బందులతో ఆటోడ్రైవర్లు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాల అందిస్తూ ఆటో డ్రైవర్ కి ఎంతో ఉపయోగంగా ఉంటుందని కోరుతున్నారు. ప్రజా రవాణాలో ఎంతో పోషిస్తున్న ఆటో డ్రైవర్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అన్నార్తులకు ఆసరాగా నిలిచిన లయన్స్ క్లబ్

**మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు**

కేసముద్రం, జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో నెల రోజులపాటు అన్నార్థుల ఆకలిని లయన్స్ క్లబ్ తీర్చిందని కేసముద్రం మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి కోలా అమరలింగేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం 31వ రోజు క్లబ్ పాస్ట్ సెక్రటరీ లక్కాకుల సత్యనారాయణ,వినోద దంపతుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో సుమారు 500 మంది రైతులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు హాజరై మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు నెల రోజులు చేయడం అనేది చాలా గొప్ప విషయమని క్లబ్ సభ్యులను అభినందించారు.క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి నెల 31 రోజులు దాతల సహకారంతో సుమారు రూ.1,20,000 ఖర్చుతో ఆరువేల మందికి పైగా అన్నదానం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.నెల మొత్తం కార్యక్రమాలకు సహకరించిన లయన్ మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్లబ్ ఏర్పడి 19 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని అందులో భాగంగా ఈ రోజు రైతుల మధ్యన ఈ అన్నదాన కార్యక్రమాలు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అలాగే అంతకుముందు రోజైన మంగళవారం



వెంకటగిరిలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు సహకారంతో అన్నదానం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ తో పాటు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, క్లబ్ కోశాధికారి శామకూరి నర్సయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్ సి యర్నం శ్రీరాములు, ఫాస్ట్ ప్రెసిడెంట్ నాగేశ్వరాచారి, ఫాస్ట్ సెక్రటరీ మారం సమ్మిరెడ్డి, పాస్ట్ ట్రెజరర్ చింతా కరుణాకర్, గార్లపాటి ప్రమోద్ కుమార్, కట్కూరి శ్రీనివాస్, కొడకండ్ల ప్రభాకర్, మడిపెద్ది వెంకటేష్,సట్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించకుంటే రెడ్ నోటీసుల జారీ: బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**పన్ను వసూళ్ల పురోగతిని క్షేత్రస్థాయి పరిశీలన**

వరంగల్ టౌన్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): పన్నులు చెల్లించకుంటే రెడ్ నోటీసుల జారీ చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. బుధవారం వరంగల్ నగర పరిధి లోని గోపాల స్వామి ఆలయ ప్రాంతంలో పన్నుల వసూలు తీరును కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ కమర్షియల్ పార్ట్ పేమెంట్ లో పెండింగ్ లు ఉండకూడదని, అలాంటి వాటికి రెడ్ నోటీసులు అందజేయాలని,మిగిలిన నిర్మాణాలకు ఆస్థి పన్నులు చెల్లించేలా చూడాలని,జూన్ - డిసెంబర్ లు మధ్య పన్ను లు చెల్లించాలని,మునిసిపల్ చట్టప్రకారం డిసెంబర్ లోపు టాక్స్ చెల్లించకుంటే పన్ను ఎగవేత దారులు (డిఫాల్టర్) గా పరిగణించబడుతారని, కావున ఇట్టి విషయానికి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని కమీషనర్ అన్నారు.

### కమీషనర్‌కు ఆస్తి పన్ను చెక్ అందజేత

హంటర్ రోడ్ ,ఇంటి నం:12-8-301/19కు చెందిన సాకేత్ ఆటో గ్యారేజ్ యజమాన్యం బకాయి పడి ఉన్న ఆస్తి పన్ను రూ.1,05,278 చెక్ ను కమీషనర్ కు ప్రధాన కార్యాలయం లో అందజేశారుఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, సానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు విజయ్, సోహైల్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు పోలీసుల ఇబ్బందులు ఉండవు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ, జనవరి31, మేజర్ న్యూస్: విధి నిర్వహణలో ఉండే వర్కింగ్ జర్నలిస్టులకు పోలీస్‌శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్య లు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగ రాజు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. సమావే శానికి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఘా ముఖ్య అతిథిగా హాజరై క్లబ్ సినియర్ సభ్యులకు ఐడీ కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన వరం గల్ గడ్డపైన పని చేస్తున్నందుకు గొప్పగా ఉందన్నారు. వరంగల్ నగరంలో పని చేసిన అధికారులకు దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ప్ర త్యేక కార్యచరణను రూపొందిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ నుంచి జర్నలిస్టులకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలి స్టులకు ట్రాఫిక్ ఆంక్షలతో కలిగే ఇబ్బందులకు తొలిగించేందుకు కృషి చే స్తానని హామి ఇచ్చారు. జర్నలిస్టులు వార్తా సేకరణలో ఇతరులను వ్యక్తిగతంగా చూడకుండా విషయపరంగా దృష్టి సారించాలన్నారు. సమస్యలను వెలికి తీయడంతో పాటు పరిష్కార మార్గాలను కూడా జర్నలిస్టులకు తెలియ చేయాలని సిపి అంబర్ కిషోర్ ఝా సూచించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్య కులు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు అత్యాధునిక సాంకేతిక సహకారంతో రూపొందించిన ఐడీ కార్డులను అందచేస్తున్నామని తెలిపారు. డూప్లికేట్ చేయడానికి వీలు లేకుండా సభ్యుల ప్రాథమిక సమాచారం తెలియ



చేసే కార్డులు ఇస్తున్నామన్నారు. అర్హులైన సభ్యుల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కొందరు పని గట్టుకుని బురద జల్లే విధంగా చేసే ఆరోపణలను సభ్యులు పట్టిం చుకోవద్దన్నారు. సినియర్ జర్నలిస్టులు దాసరి కృష్ణారెడ్డి, బీఆర్ లెనిన్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఐడీ కార్డులు అందచేయడంతో పాటు ఇతర హామీలను కూడా త్వరలో అమలు చేయాలన్నారు. కార్యక్రమం లో టియూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ , వరంగల్ జిల్లాల ప్రధా న కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, 143 వరంగల్ జిల్లా అధ్యక్షులు మెండు రవీందర్, టి ఏజేఎఫ్ రాష్ట్ర నాయకులు నూటంకి ప్రభాకర్, సినియర్ జర్నలిస్టులు , ప్రెస్ క్లబ్ కమిటీ పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.





# టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమస్యలు పరిష్కారం

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

వరంగల్ టౌన్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): టాక్స్ మేళా ద్వారా రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాక్స్ మేళా లో దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని కమీషనర్ పరిశీలించి, సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టాక్స్ మేళా నిర్వహించడం జరుగు తుందని, నగరానికి చెందిన ప్రజలు టాక్స్ సంబంధమైన అంశాలు, టాక్స్ సవరణ, వి ఎల్ టి టాక్స్ నుండి ఇంటి నంబరు మార్చుకో వడం, ఇంటి పన్ను సవరణ,ఇంటి యజమాని పేరు మార్చుకోవడం, ఇంటి నంబర్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవచ్చునని,అంతే కాకుండా ఆన్లైన్ సేవలు అన్ని సి డి ఎం ఏ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, అట్టి సేవలు కుడా పొందవచ్చునని, పన్నుల సంబంధ అంశాలు పరిష్కారం కావడానికి ఇదొక్క చక్కని వేదికని, ఇట్టి సదవకాశాన్ని నగర పౌరులు వినియోగించుకోవాలని కోరారు. ఫిబ్రవరి–మార్చి మాసం రాబోతుందని, మునిసిపల్ చట్టం ప్రకారం జూన్ – డిసెంబర్ మధ్య కాలం లోనే పన్నులు చెల్లించాల్సి ఉంటుందని, నల్లా పన్నులు,అస్తి పన్నులు,ట్రేడ్ లైసెన్స్ లు ఉన్న కమర్షియల్ షాపులు వెంటనే పన్నులు చెల్లించి బల్దియా కు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఈ సందర్భం గా కమీషనర్ ప్రజలను కోరారు.అనంతరం అదనపు కమీషనర్ మాట్లాడుతూ ఇట్టి మేళా యందు 13 మంది వివిధ రెవిన్యూ సంబంధ అంశాల పరిష్కారం పై దరఖాస్తులు అందజేశారని,అట్టి ఫిర్యాదు లను రెవెన్యూ సిబ్బంది కి అందజేసి వారం లోగా పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, సూపరిండెంట్ ఆనంద్, ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత వాహనంతో విద్యుత్ ఛార్జింగ్ బైక్ తయారీ...!

### 3 గంటల ఛార్జింగ్ తో 60 కిలోమీటర్ల ప్రయాణం

### కోనాపురం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ అనుమాండ్ల మల్లేశం ప్రతిభ

### అభినందిస్తున్న గ్రామస్తులు, పలువురు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కిరాణం షాపు నడుపుకుంటూ ఎలక్ట్రిషియన్ పనులు చేసే సాధారణ నిరుపేద కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి విద్యుత్ చార్జింగ్ తో నడిచే ద్విచక్ర వాహనాన్ని రూపొందించాడు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన అనుమాండ్ల మల్లేశం వయసు 55 ఏళ్లు. ఆయన గ్రామంలో కిరాణం దుకాణం నడుపుకుంటూ ఎలక్ట్రీషియన్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పెట్రోల్ ధరలు విపరీతంగా పెరగడంతో తనకు ఉన్న పరిజ్ఞానంతో బజాజ్ 100 ఈఎస్ సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాన్ని రూ.3 వేల 500కు కొనుగోలు చేశాడు. ఆ వాహనానికి ఉన్న పాత ఇంజన్ ను తొలగించి 48 వాట్స్, 750 ఓల్టేజీ ఇవి లిథియం బ్యాటరీని రూ.35 వేలకు కొనుగోలు చేసి అమర్చాడు. అలాగే దానికి అనుసంధానంగా 750 వాట్స్ మోటార్, కంట్రోలర్, టోటర్ లను రూ.15 వేలకు కొనుగోలు చేసి అమర్చాడు. విద్యుత్ ఛార్జింగ్ వాహనం తయారీకి రెండు నెలలు పట్టిందని రూ. 53 వేల 500 ఖర్చయిందని అనుమాండ్ల మల్లేశం తెలిపాడు. మూడు గంటల పాటు విద్యుత్ ఛార్జింగ్ చేస్తే 40 కిలోమీటర్ల వేగంతో 60 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని వెల్లడించాడు.







పెట్రోల్ ధరలు మండుతున్న ప్రస్తుత రోజుల్లో విద్యుత్ ఛార్జింగ్ బైక్ ద్వారా ఎంతో మేలు కలుగుతుందని తెలిపాడు. విద్యుత్ ఛార్జింగ్ బైకు కొందామంటే మార్కెట్లో రూ.1 లక్ష పైగా రేట్లు ఉన్నాయని దానిని కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక నాకు ఉన్న ప్రతిభ పరిజ్ఞానంతో ఎలక్ట్రీషియన్ పై ఉన్న అనుభవంతో విద్యుత్ ఛార్జింగ్ బైకు తయారుచేసుకొని ఎలాంటి ఖర్చు లేకుండా తిరుగుతున్నానని తెలిపాడు. ప్రభుత్వం ఆర్థికంగా తనకు చేయూతనందిస్తే మరిన్ని విద్యుత్ ఛార్జింగ్ బైకులు తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మార్కెట్లోకి తీసుకువస్తానని ఆయన తెలిపాడు. ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే బైక్ తయారుచేసిన అనుమాండ్ల మల్లేశంను గ్రామస్తులు, పలువురు అభినందిస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపిని ఓడించాలి

**కార్మిక, కర్షకుల ప్రయోజనాలను తాకట్టు పడుతున్న మోదీ**

**ఫిబ్రవరి 18న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి**

**సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపిని ఓడించాలని, కార్మిక, కర్షకుల ప్రయోజ నాలను తాకట్టు పెడుతున్న ప్రధాని మోదీని గద్దె దించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆ లిండియా ప్రధాన కార్య దర్శి తపన్సేన్ కార్మికులకు పిలుపు నిచ్చారు. బుధవారం హను కొండ జిల్లా కేంద్రంలో జరిగిన సభలో ముఖ్య అతిధిగా తపన్ సేన్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదిన్నరేండ్లుగా విద్వేష, మత రాజకీ యాలు చేస్తుండడంతో దేశ ప్రజల జీవితాలు సంక్షోభంలో కూరుకు పోయా యన్నారు. కేంద్రంలో పాలిస్తున్న ప్రధాని మోదీ ప్రభుత్వం గ్యాస్టోర్గ్గా వ్యవ హరిస్తుందని చెప్పారు. కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికుల హక్కులను కేంద్రం తుంగలోకి తొక్కిందన్నారు. కార్మిక కోడ్ను తీసుక వచ్చి యాజమా న్యాలకు కేంద్ర వత్తాసు పలికి కార్మిక హక్కులను అణిచి వేసిందన్నా రు. మన పోరాటం కార్పొరేట్, మతోన్మాద శక్తుల మీదనేన్నారు. అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తున్న మోదీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఫిబ్రవరి 18న దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘ వులు మాట్లాడుతూ బిజేపిని ఓడించకపోతే హక్కులు ఉండవన్నారు. బిజే పిని ఓడించడమే కర్తవ్యం కావాలన్నారు. దేశంలో మోదీ ప్రధాని అయ్యాక





రాజ్యాంగానికి , హక్కులకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రశ్నించేప కవు లను , మేధావులను, ఉద్యమ కారులను మోదీ జైల్లో పెట్టించార న్నారు. ప్రొఫెసర్ సాయిబాబా , వరవరరావుల ఆరోగ్యం బాగో లేక పోయిన జైళ్లల్లో వేసి ఇబ్బందులకు గురి చేశారన్నారు. దేశంలో సనాతన ధర్మాన్ని అమలు చేస్తామని బిజేపి నేతలు బెబుతున్నారని పేర్కొన్నారు. తమిళనాడు మంత్రి ఉదయనిధి మారన్ సనాతన ధర్మాన్ని రూపుమా పాలని ప్రకటించారని దీనిపై బిజేపి నేతలు పెద్ద పెట్టున దుష్ప్రచారం చేశారన్నారు. సమావేశంలో సిఐటియు ఆలిండియా కార్యదర్శి విఆర్ సిందు , రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు , ఎం. సాయిబాబా, పాలడుగు భాస్కర్ , వెంకటేష్ , రాగుల రమేష్, ప్రభాకర్ రెడ్డి, రజిత, చక్రపాణి, చుక్కయ్య, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదం తీసుకున్న మాజీ ఎమ్మెల్యే



పరకాల ,జనవరి 31, సూర్య న్యూస్: మేడారంలోని సమ్మక్క సారలమ్మను బుధవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలాని కోరుకోవడం జరిగిందని తెలిపారు.



## పట్టభద్రులు ఓటర్ నమోదు చేసుకునేలా చర్యలు



పాలకుర్తి,జనవరి31 (మేజర్ న్యూస్ సూర్య): మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా ధరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలని తీన్మార్

**తహసిల్దార్ కు వినతిపత్రం అందించిన తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి నియోజకవర్గ ఇన్చార్జి గాడిపెల్లి యాకన్న**

మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి,నియోజకవర్గ ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని,అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామని,ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందని,మండలంలోని 2020 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని,తహశీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## సర్పంచులను సన్మానించిన ఎంపీడీవో

**పాల్గొన్న ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు**

**జడ్పీటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్ గౌడ్**

ఖానాపురం, జనవరి(31) మేజర్ న్యూస్: ఖానాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం హాల్లో సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం జరిగింది,ఈ నెలతో సర్పంచుల పదవి కాలం పూర్తి అవుతుండడంతో మండ లంలోని 20 గ్రామాలకు సంబంధించిన సర్పంచులకు ఎంపీడీఓ సుమనవాణి శాలువాతో సన్మానించి, మెమొండం బహుకరించడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవ త్సరాలు ప్రతి సర్పంచ్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిపాలన సాగించడం చాలా సంతోషకరమని అన్నారు, మండలంలోని కొన్ని గ్రామాలలో చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పటికీ సమయ భావంతో ప్రవర్తించి నాకు సహకరించిన సర్పంచులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సర్పంచులు అందరూ అభివృద్ధి విషయంలో గాని పరిశుద్ధ పనుల విషయంలో గాని గ్రామ కార్యదర్శులను కలుపుకొని ముందుకు సాగినందుకు కృతజ్ఞతలు తెలిపారు,మీరందరూ మున్ముందు మరిన్ని పదవులు అధిరోహించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఎంపీడీవో సుమనామని, ఎంపీ ఓ రవి, జడ్పీటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్, వైస్ఎంపీపీ రామసాయం ఉమాఉపేందర్ రెడ్డి, మండలఅధ్య క్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, అన్ని గ్రామాల సర్పంచు లు ఎంపీటీసీలు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించకుంటే రెడ్ నోటీసుల జారీ







## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

## పన్ను వసూళ్ల పురోగతిని క్షేత్రస్థాయి పరిశీలన

వరంగల్ టౌన్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య)పన్నులు చెల్లించకుంటే రెడ్ నోటీసుల జారీ చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. బుధవారం వరంగల్ నగర పరిధి లోని గోపాల స్వామి ఆలయ ప్రాంతంలో పన్నుల వసూలు తీరును కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ కమర్షియల్ పార్ట్ పేమెంట్ లో పెండింగ్ లు ఉండకూడదని, అలాంటి వాటికి రెడ్ నోటీసులు అందజేయాలని,మిగిలిన నిర్మాణాలకు ఆస్థి పన్నులు చెల్లించేలా చూడాలని,జూన్ - డిసెంబర్ లు మధ్య పన్ను లు చెల్లించాలని,మునిసిపల్ చట్టప్రకారం డిసెంబర్ లోపు టాక్స్ చెల్లించకుంటే పన్ను ఎగవేత దారులు (డిఫాల్టర్) గా పరిగణించబడుతారని, కావున ఇట్టి విషయానికి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని కమీషనర్ అన్నారు.

### కమీషనర్ కు ఆస్తి పన్ను చెక్ అందజేత

హంటర్ రోడ్ ,ఇంటి నం:12-8-301/19 కు చెందిన సాకేత్ ఆటో గ్యారేజ్ యజమాన్యం బకాయి పడి ఉన్న ఆస్తి పన్ను రూ.1,05,278 చెక్ ను కమీషనర్ కు ప్రధాన కార్యాలయంలో అందజేశారుఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, సానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు విజయ్, సోహైల్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్ట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రజ్ఞాపురం శ్రీధర్

## యూత్ అధ్యక్షునిగా పల్లె ప్రభుదాసు





నర్మేట జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమార్ స్వామి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి రాష్ట్ర ఓబిసి సెల్ కార్యదర్శి పరిధిల యాదయ్య జిల్లా కార్యదర్శి బుక్య జయరాం గాదె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నర్మేట గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రజ్ఞాపురం శ్రీధర్, యూత్ గ్రామ కాం గ్రేస్ అధ్యక్షుడుగా పల్లె ప్రభుదాస్, మహిళా అధ్యక్షురాలుగా పులి రేణుక,అలాగే సూర్య బండ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య శంకర్ ,యూత్ అధ్యక్షుడు భుక్య రమేష్ ,మహిళా అధ్యక్షురాలు భుక్య సరిత లను మండల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కళ్యాణం మురళి, మండల నాయకులు బైరగోని ఆంజనేయులు, సారాబు మధు, చెవుల పరశురాములు, రావుల భిక్షపతి, ఎనగాల రవీందర్ రెడ్డి, తీగుళ్ల భూపతి రెడ్డి, వలబోజు శ్రీనివాస్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మార్క చంద్రకళ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవలపల్లి భాగ్యలక్ష్మి, దారావతులక్ష్మి, నాయకులు కూకట్ల చంద్రమౌళి, బండి అశోక్ ముడికే పరమేశ్వర్, కన్నెబోయిన రామకృష్ణ, గొట్టే వెంకటయ్య, లక్ష్మీనారాయణ, బాల్ సింగ్, ముద్దం గట్టయ్య, గడ్డం మహేష్, ముక్కెర రాజేష్, సంఘీ రాజు, బత్తుల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

## జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్(సూర్య): నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కరించాలనిమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ల వారీగా కేసులు తగ్గించుకోవాలన్నారు.నిర్ణీత గడువు లోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాల న్నారు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు,174 క్రైమ్ పిసి తదితర కేసులను సమీక్ష చేశారు.మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు,చార్జ్ షీట్లు,సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాల న్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సిసి టిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందు పరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణ కు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు. పోక్సోకేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల,చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాల న్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు,తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు





పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఎన్డిపిఎస్ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించాలన్నారు. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను,యువతను కాపాడుకోగలుగుతామ న్నారు. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు.ఈ కార్యాక్రమం నందు జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చిన్నయ్య,డీఎస్పీలు తీరదలా సత్యనారాయణ, వెంకటేశ్వరా బాబు, విజయ్ ప్రతాప్, జిల్లా సిఐలు, ఎస్.ఐల తో పాటు స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలాజీ వరప్రసాద్,డిసి ఆర్ బి సీఐ శ్రీనివాస్,ఐటీ సెల్ సీఐ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తాం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



సంగెం జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య): ఆరు గ్యారంటీల అమలును ఖచ్చితంగా అమలు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి 34 మంది లబ్ధిదారులకు 34 లక్షల 39 వేల 44 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ఒక వరంలాంటిదని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్న పేద ఇంటి ఆడపడుచుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను చెల్లించడం జరుగుతున్నదని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని ఆరు నూరైనా అమలు చేసి తీరుతామని ఈ ప్రభుత్వం ఉంటుందో,ఊడుతుందోనని కొందరు అంటున్నారని ఐదు సంవత్సరాలు విజయవంతంగా సుపరిపాలన అందించి ప్రజల మన్ననలను పొందుతామని అన్నారు.త్వరలోనే కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు; పేదింటి ఆడపడుచులకు లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని,కొత్తగా పెళ్లైనవారికి త్వరలో లక్ష రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారం అదనంగా ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో గత నెలలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యలను దరఖాస్తుల ద్వారా తీసుకోవడం జరిగిందని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవరు ఎలాంటి అపోహలకు గురికావద్దని ప్రతి నాలుగు నెలలకోసారి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దరఖాస్తు చేయనివారు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందవచ్చని అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు ఏ స్థాయిలో నిర్మాణాలు ఉన్నాయో వివరాలు సేకరించాలని అధికారులను కోరడం జరిగిందని వివరాల ఆధారంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో వారికి ఆత్మీయసభ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ల పెండింగ్ బిల్లులను ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం వేల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు.మండలంలోని 33 గ్రామపంచాయితీలకు చెందిన సర్పంచులు ఉండగా కేవలం 8 మంది మాత్రమే హాజరయ్యారని, మిగతా సర్పంచులు ఎందుకు హాజరు కాలేదని అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లుల విషయంలో సమాలోచనలు చేస్తుందని సాధ్యమైనంతవరకు బిల్లులు ఇప్పించే ప్రయత్నం చేస్తానని తెలిపారు.సర్పంచుల పదవీ కాలం ముగియడంతో సర్పంచ్ లకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీందర్,జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,ఎంపీపీ కందకట్ల కళావతి, వైస్ ఎంపీపీ మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగాం రమేష్ ,పసునూరి భాస్కర్, కందిమల్ల శ్రీకాంత్, విలసాగరం వెంకటేశ్వర్లు, కట్ట స్వామి, మెట్టుపల్లి ఏలియా,మెట్టుపల్లి భాస్కర్,మెట్టుపల్లి బాబు, ఆగపాటి రాజు, పులి సాంబయ్య, మాందాటి లక్ష్మారెడ్డి, ఎండి పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, అప్పాల కవిత,చింతలపల్లి సర్పంచ్ ఇండ్ల రవికుమార్, ఎంపిటిసి సంపత్ రెడ్డి, నాయకులు గుండేటి రాజేష్,రాజు,శ్రీకర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.






## సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య): సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ వారి ఆదేశానుసారము స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపు ల ద్వారా నిర్వహించడం జరుగుతుం దని, అర్హులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకుగాను మీసేవ కేంద్రాలకు వెళ్లి నిర్ణయించిన ఫిబ్రవరి 7, 28 తేదీలలో స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావలసినవారు ముందుగా ఆ యా మండలాల పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కొత్తగా సదరం ధ్రువీకరణ పత్రాలు పొందేవారు ఏడవ తేదీన 150 మంది 28వ తేదీన మరో 150 మంది స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సదరం సర్టిఫికెట్ కాలపరిమితి ముగిసిన వారు 150 మంది ఫిబ్రవరి 14వ తేదీన తిరిగి రెన్యువల్ చేసుకోవాల న్నారు. స్లాట్ బుకింగ్ కొరకు మీసేవ సెంటర్లో చార్జి క్రింద 35 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు.300 కొత్తవి 150 రెన్యువల్ తో కలిపి మొత్తంగా 450 స్లాట్లు అందుబాటులో ఉంచి నట్లు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి సదరం ధ్రువీకరణ పత్రం పొందేందుకుగాను మీసేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ మొదలవుతున్నందున అర్హులైన వారు వినియోగించుకోవాలని కోరారు.

## వైకుంఠధామం కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించిన సర్పంచ్ గోదల రాజిరెడ్డి

వేలేర్ జనవరి 31 సూర్య న్యూస్): మండలం మల్లి కుదుర్ల గ్రామంలో 10 లక్షలతో నూతన వైకుంఠధామం ఏర్పాటు చేసారు. సర్పంచ్ గోదల రాజిరెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిధిగా స్థానిక జెడ్పిటిసి చాడ సరిత హాజరై ముప్పై లక్షల






వ్యయం తో రెండు కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి వెంకటేష్ వార్డు సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.